




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్
బుధవారం 17 డిసెంబర్ 2025 పేజీలు 8





# తుది దశ పోరుకు సిద్ధం..!

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
- 163 సర్పంచ్ స్థానాలకు, 1,448 వార్డు స్థానాలకు ఎన్నికలు
- సర్పంచ్ బరిలో 549, వార్డు మెంబర్ కోసం3,949 పోటీ
- 30 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్
- ఆరు స్థానాలు పాలకవర్గంతో పాటు ఏకగ్రీవం, ఇవన్నీ తండ పంచాయతీలే
- కోర్టు కేసుతో ఆగిన నర్సంపల్లి పంచాయతీ ఎన్నిక


బ్యాలెట్ బాక్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చివరి ఘట్టమైన మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. నేడు బుధవారం ఉదయం 7 గంటలకు జరగనున్న చివరి మూడో విడత ఎన్నికలకు సంబంధించి భారీ స్థాయిలో మూడంచల భద్రతను పోలీసులు ఏర్పాటు చేశారు. మండల స్థాయిలో బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రిని మంగళవారం అందజేశారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది వెళ్లి రావడానికి బస్సులు కేటాయించారు. పంచాయతీ ఎన్నికల పోలింగ్ తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభంకానుంది. లెక్కిపు సజావుగా, పారదర్శకంగా జరిగేలా ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు. మూడో విడతలో ఏడు మండలాల్లో 173 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 10 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 163 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందు కోసం 549 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అలాగే 1,590 వార్డు స్థానాలకు 142 స్థానాలు ఏకగ్రీవం కాగా 1,448 వార్డుస్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. 3,943 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నేడు బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం

మిగతా 2లో

# రాష్ట్రపతి పర్యటన సజావుగా జరగాలి

- హకీంపేట ఎయిర్‌పోర్టులో ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి


రాష్ట్రపతి పర్యటన సందర్భంగా నోడల్ అధికారితో కలిసి ఏర్పాట్లను, చూస్తున్న కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 16):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం ఈనెల 17న హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరిధిలోని హకీంపేట ఎయిర్‌పోర్టులో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మంగళవారం పరిశీలించారు. రాష్ట్రపతి సాయంత్రం 4.25 గంటలకు హకీంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకునే సందర్భంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ఆతిథ్య ఏర్పాట్లు, మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రపతి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగినదైనందున జిల్లా స్థాయి అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్రపతి హకీంపేట ఎయిర్‌పోర్టుకు రానున్న నేపథ్యంలో కీసర ఆర్డీవోను నోడల్ అధికారిగా నియమించామని, ఆయన సమన్వయంతో ఎలాంటి అంతరాయాలు లేకుండా పర్యటన సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అలాగే, ఎయిర్‌పోర్టు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మొక్కలు, ప్లాంటేషన్ చేపట్టడంతో పాటు, రాష్ట్రపతి ప్రయాణించే రహదారుల ఇరువైపులా ఆకర్షణీయమైన మొక్కలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రపతికి స్వాగతం పలికేందుకు విచ్చేసే రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులకు సంబంధించిన సీటింగ్, ఆతిథ్య ఏర్పాట్లు సముచితంగా ఉండేలా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

మిగతా 2లో

# ప్రతి అధికారి ఎన్నికల విధులు జాగ్రత్తగా వ్యవహరించాలి

- జిల్లా సాధారణ ఎన్నికల అధికారి, షేక్ యాస్మిన్ బాష

**పరిగి.మేజర్ న్యూస్(డిసెంబర్ 16)** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా సాధారణ ఎన్నికల అధికారిషేక్ యాస్మిన్ బాష అన్నారు. మంగళవారం పరిగి మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను, జిల్లా సాదారణ ఎన్నికల అధికారి యాస్మిన్ భాష క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణిని పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి... పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్‌ని

మిగతా 2లో



# తుది దశ పోరుకు సిద్ధం..!

| మండలాల వారీగా ఓటర్ల వివరాలు | | | | |
|---|---|---|---|---|
| మండలం | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
| అబ్దుల్లాపూర్‌మెట్ | 17740 | 17841 | 4 | 35585 |
| ఇబ్రహీంపట్నం | 15780 | 16053 | 2 | 31835 |
| కందుకూరు | 25865 | 25841 | 0 | 51706 |
| మాడ్గుల | 22780 | 21898 | 0 | 44678 |
| మహేశ్వరం | 22233 | 22351 | 4 | 44588 |
| మంచాల | 20477 | 19443 | 0 | 39920 |
| యాచారం | 24973 | 25221 | 1 | 50195 |
| మొత్తం | 149848 | 148648 | 11 | 298507 |

| ఫేజ్–3లో.. మండలాల వారీగా సర్పంచ్ స్థానాల వివరాలు | | | | |
|---|---|---|---|---|
| మండలం | సర్పంచ్ స్థానాలు | ఏకగ్రీం | ఎన్నికలు జరిగేవి | పోటీలో ఉన్న అభ్యర్థులు |
| అబ్దుల్లాపూర్‌మెట్ | 14 | 01 | 13 | 41 |
| ఇబ్రహీంపట్నం | 14 | 0 | 14 | 37 |
| కందుకూరు | 35 | 03 | 32 | 114 |
| మాడ్గుల | 33 | 03 | 30 | 102 |
| మహేశ్వరం | 30 | 02 | 28 | 99 |
| మంచాల | 23 | 01 | 22 | 73 |
| యాచారం | 24 | 0 | 24 | 83 |
| మొత్తం | 173 | 10 | 163 | 549 |

| ఫేజ్–3లో మండలాల వారీగా వార్డు స్థానాల వివరాలు | | | | |
|---|---|---|---|---|
| మండలం | వార్డు స్థానాలు | ఏకగ్రీం అయినవి | ఎన్నికలు జరిగేవి | పోటీలో ఉన్న అభ్యర్థులు |
| అబ్దుల్లాపూర్‌మెట్ | 134 | 08 | 126 | 360 |
| ఇబ్రహీంపట్నం | 144 | 04 | 140 | 350 |
| కందుకూరు | 312 | 33 | 279 | 780 |
| మాడ్గుల | 294 | 62 | 232 | 602 |
| మహేశ్వరం | 258 | 12 | 246 | 653 |
| మంచాల | 216 | 11 | 205 | 549 |
| యాచారం | 232 | 12 | 220 | 655 |
| మొత్తం | 1,590 | 142 | 1,448 | 3,949 |

**మొదటిపేజీ తరువాయి...**

ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకు కౌంటింగ్, తుది ఫలితాలు వెల్లడి కానున్నాయి. మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన ఎన్నికలు కోర్టు కేసు ఉన్నందనా ఎన్నికలు నిర్వహించడం లేదు.

**ఆరు స్థానాలు... పాలక వర్గంతో పాటు ఏకగ్రీవం**

పది సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా అందులో కందుకూరు మండలం దాసర్లపల్లి తండా, మాడ్గుల మండలం పల్లెతండా, కొర్ర తండా, సంద్రలగూ తండా, మహేశ్వరం మండలంలోని ఉప్పుగూడ తండా, మంచాల మండలంలోని కొర్రవాని తండా పాలక వర్గం (వార్డు సభ్యులు, సర్పంచ్ స్థానాలు) మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సర్వం సిద్ధం..

అధికారం యంత్రాంగం నేటి ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. 1969 మంది పీవోలు, 2809 వోపీవోలు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. సున్నితమైన పోలింగ్ స్టేషన్లలో 24 మంది మైక్రో అబ్జర్వర్లు , 30 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో పోలింగ్‌ను వీడియో గ్రఫీ చేసేలా ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ కేంద్రాల్లో కూడా వీడియో గ్రఫీ చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో 55 మంది జోనల్ అధికారులు, ఎఫ్‌ఎస్టీలు 21, ఎస్‌ఎస్‌టీలు 21, ఫేస్–2లో స్టేజ్–2 ఆర్వోలు 193, మండల స్థాయి పర్యవేక్షకులు 21, ఎంసీసీ బృందం 22, వ్యయ బృందాలు (ఏఈవోలు)21 విధుల్లో పాల్గొంటున్నారు.

**ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలి : జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి** ఫేజ్–3లో జరిగే ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మంచాల మండలం ధన్‌రెడ్డి పంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు. అధికారులకు పంపిణీ చేసిన ఎన్నికల మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్స్‌లను పరిశీలించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసుకుని ప్యాక్ చేసుకోవాలని తెలిపారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలపాలన్నారు. తాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది నిర్వహించే వారి విధులను వివరించారు. ఆయన వెంట ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, తహసీల్దార్లు ఉన్నారు.

## రాష్ట్రపతి పర్యటన సజావుగా జరగాలి



**మొదటిపేజీ తరువాయి...**

జారీ చేశారు. అవసరమైన ప్రాంతాల్లో మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్‌కు, అలాగే వైద్య సిబ్బంది, మెడికల్ కిట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. రాష్ట్రపతి హకీంపేట నుంచి బొల్లారం వెళ్లే మార్గంలో గుంతలు పూడ్చి, అవసరమైన చోట కొత్త రోడ్డు వేసి ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రోడ్లు %డ% భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రపతి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లేంత వరకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా, ముందస్తుగా సిబ్బంది, జనరేటర్ సిద్ధంగా ఉంచాలని ట్రాన్స్‌కో ఎస్‌ఈకి స్పష్టం చేశారు. ఎయిర్‌పోర్టులో అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలని ఫైర్ ఆఫీసర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, శామీర్‌పేట్ ఎంఆర్‌ఓ సంయుక్త, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, జిల్లా ఉద్యాన శాఖాధికారి శ్రీధర్, తూంకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి అధికారి ఎన్నికల విధులు జాగ్రత్తగా వ్యవహరించాలి



**మొదటిపేజీ తరువాయి...**

చెక్ చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....సజావుగా ఎన్నికల నిర్వహణ చెక్ లిస్ట్ చూసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు, బాక్సులు జాగ్రత్త గా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రి బ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనిఅధికారులను ఆదేశించారు. రూట్ల వారీగా బస్సులు బయలుదేరే విధంగా దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్, పరిగి తహసిల్దార్ వెంకటేశ్వరి,ఎంపీడీవోలు, స్పెషల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడో విదతలో.. 10 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం

### ఆరు స్థానాలు... పాలక వర్గంతో పాటు ఏకగ్రీవం



వాంకడావత్ బుజ్జి



ముదవత్ హన్మంత్ నాయక్



సభావత్ జైపాల్ నాయక్



చంటి నాయక్



కోట ప్రభాకరరెడ్డి



విస్లావత్ శ్రీను నాయక్



సరితాదేవి లాల్ నాయక్



కొర్ర జబ్బర్‌లాల్



నేనావత్ రాజు



సభావత్ మంజుల చత్రునాయక్

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16)**: నేడు మూడో విడత పంచాయతీ ఎన్నికలు నేడు జిల్లాలో జరగనున్నాయి. మొత్తం ఏడు మండలాల్లో 173 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 10 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 163 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందు కోసం 549 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పది సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా అందులో కందుకూరు మండలం దాసర్లపల్లి తండా, మాడ్గుల మండలం పల్లెతండా, కొర్ర తండా, సంద్రలగూ తండా, మహేశ్వరం మండలంలోని ఉప్పుగూడ తండా, మంచాల మండలంలోని కొర్రవాని తండా పాలక వర్గం (వార్డు సభ్యులు, సర్పంచ్ స్థానాలు) మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**ఏకగ్రీవ సర్పంచ్‌లు వీరే..**

అబ్దుల్లాపూర్‌మెట్ : 1) కోట ప్రభాకర్‌రెడ్డి, పిగ్లీపూర్ గ్రామ పంచాయతీ

కందుకూరు : 1) విస్లావత్ శ్రీను నాయక్, సార్లరావులపల్లి పంచాయతీ. 2) వాంకడావత్ బుజ్జి, దాసర్లపల్లి తండా పంచాయతీ. 3) ముదవత్ హన్మంత్ నాయక్, దావూద్‌గూడ తండా పంచాయతీ

మాడ్గుల : 1) సభావత్ జైపాల్ నాయక్, సంద్రాల్లగడ్డ తండా. 2) సరితాదేవి లాల్ నాయక్, పల్లెతండా, 3) కొర్ర జబ్బర్‌లాల్, కొర్ర తండా పంచాయతీ.

మహేశ్వరం: నేనావత్ రాజు, ఉప్పుగడ్డ తండా పంచాయతీ. 2) సభావత్ మంజుల చత్రునాయక్, దిల్వార్‌గూడ పంచాయతీ.

మంచాల : 1) చంటి నాయక్, కొర్రవాని తండా పంచాయతీ.

# క్రీస్తు సందేశంతో ప్రేమ-శాంతి వికాసం

**● 50 చర్చిలకు రూ.15 లక్షల ఆర్థిక సహాయం ● డా. పట్నం మహేందర్ రెడ్డి**




**మేడ్చల్,మేజర్ న్యూస్ (డిసెంబర్,16):** క్రీస్తు ప్రవచన మార్గంలో ప్రేమను పెంపొందిస్తూ, భారత రాజ్యాంగంలోని లౌకిక తత్వాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ప్రభుత్వ శాసనమండలిలో చీఫ్ వీప్ డా. పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలను ఆయన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు.

మేడ్చల్ పట్టణంలోని జేవియర్ గార్డెన్‌లో జరిగిన యునైటెడ్ క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా హాజరైన డా. మహేందర్ రెడ్డి, జిల్లాలోని 50 చర్చిలకు ఒక్కో చర్చికి రూ.30 వేల చొప్పున మొత్తం రూ.15 లక్షల నిధులను పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారు. క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ఐక్యత, ఆనందంతో ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన సామూహిక విందులో సుమారు 2,000 మంది క్రైస్తవులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులు సహా మైనారిటీల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వంటి సంక్షేమ నిర్ణయాలు ఇందుకు నిదర్శనమని డా.మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,... మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉందని తెలిపారు. క్రీస్తు ప్రవచనాల్లోని ప్రేమ, శాంతి సందేశాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్, ఆర్టీవో సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ చైర్మన్ సత్యనారాయణ, హజ్ కమిటీ సభ్యులు ముజీబ్, మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పోచంపల్లి, అల్వాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, తుంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్‌నగర్ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి

**కలెక్టర్‌కు డీసీసీ ప్రెసిడెంట్ వజ్రేష్ యాదవ్ వినతి**



కలెక్టర్‌ను కలిసి జవహర్ నగర్ సమస్యల పరిష్కారానికి వినతిపత్రం ఇస్తున్న వజ్రేశ్..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 16):** మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని జవహర్‌నగర్ సర్కిల్‌లో నెలకొన్న ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోరుతూ మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మంగళవారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,... జవహర్‌నగర్‌ను మినీ ఇండియాగా పిలుస్తారని, ఇక్కడ సుమారు 200 కాలనీల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు గత 30 ఏళ్లుగా నివాసం ఉంటున్నారని తెలిపారు. అయితే, పాత ఇండ్ల స్థానంలో పక్కా ఇళ్ల నిర్మాణానికి గానీ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద గానీ అనుమతులు మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో జీవో 58, 59ల ద్వారా పట్టాలు పొందినప్పటికీ, ప్రస్తుతం నూతనంగా ఇళ్ల నిర్మాణానికి అనుమతులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ అంశంపై స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

అదేవిధంగా, జవహర్‌నగర్‌లో మిగిలి ఉన్న ఖాళీ స్థలాల అంశం న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉండటంతో అక్కడ చేపట్టాల్సిన ఓపెన్ జిమ్, సమీకృత మార్కెట్, క్రీడా ప్రాంగణం వంటి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు ప్రైవేటు వ్యక్తులు ఖాళీ స్థలాలను కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని, కావున ప్రభుత్వ భూములను కాపాడుతూ తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సమస్యలపై సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వజ్రేశ్ యాదవ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం. శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యకు గ్లోబల్ గుర్తింపు

**లక్ష్మాపూర్ ప్రాథమిక పాఠశాలపై అంతర్జాతీయ బృందం ప్రత్యేక ప్రశంసలు**



**శామిర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్,16):** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయ కుమారితో కలిసి అమెరికాకు చెందిన అంతర్జాతీయ విద్యార్థుల బృందం సందర్శించింది. విద్య మరియు పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో పాఠశాలలో అమలవుతున్న విద్యా విధానాలు, మౌలిక వసతులు, ఉపాధ్యాయులు-విద్యార్థుల మధ్య ఉన్న సాన్నిహిత్యం, గ్రామస్తుల సహకారం, ప్రభుత్వంతో పాటు దాతల భాగస్వామ్యం, క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం, పోటీ ప్రపంచానికి అనుగుణంగా సాగుతున్న బోధనా ప్రక్రియ, తల్లిదండ్రుల అవగాహన వంటి అంశాల ను సవివరంగా పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడి, పాఠశాల పనితీరును తెలుసుకున్న నిపుణుల బృందం, ఇక్కడ అందిస్తున్న నాణ్యమైన విద్య, సదుపాయాలపై హర్షం వ్యక్తం చేసింది. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలపై అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన ఆసక్తి చూపడం లక్ష్మాపూర్ గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు, స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీ విద్యార్థుల బృందం, విద్య మరియు పరిశోధన శిక్షణ మండలి అధికారులు, మండల విద్యాశాఖ అధికారి భాగ్యమణి, ప్రధానోపాధ్యాయులు స్వప్నారెడ్డి, కొల్తూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింగరావు, షామీర్‌పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. వేణు, ఎస్‌జీటీ సాయి ఐశ్వర్య, ఉపాధ్యాయులు అనిత, వినోద, కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడే మూడో విడత సర్పంచ్ ఎన్నికలు...

**● కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ఎన్నికలు..**

**● శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు..**

**● చెన్గోముల్ ఎస్సై భరత్ రెడ్డి**




**పూడూర్, మేజర్ న్యూస్, (డిసెంబర్ 16):** ఎన్నికల నియమావళిని పాటిస్తూ శాంతియుతంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెన్గోము ల్ ఎస్ఐ భరత్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల ప్రజలకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎవరైనా ఎన్నికల నియమాలని అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించా రు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రసంగాలు,విద్వేషాలు,వర్గ పోరు రేకెత్తించే విధంగా వ్యాఖ్యలు చేయరాదన్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే గ్రూప్ అడ్మిన్ పై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల కోడ్,144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరైనా రెచ్చగొట్టే విధంగా చర్యలకు పాల్పడితే చట్టం నుండి మిమ్మల్ని ఎవరు కాపాడలేరని అన్నారు.ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఓటర్లు ఉదయం 7మధ్యాహ్నం1 గంట వరకు పోలింగ్ కేంద్రాలలో తమ తమ ఓటును వినియోగించుకోవాలని తెలిపారు.ఎన్నికల సమయంలో అలజడలు సృష్టించిన,ఒక వర్గంపై మరొక వర్గం తప్పుడు ప్రచారాలు చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు శాంతియుతంగా నిష్పక్షపాతంగా జరిపేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు ప్రజల సహకరించాలని కోరారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత బొడిగే కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు



బోడిగే కృష్ణగౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మేయర్ అమర్ సింగ్ తదితరులు.

**మేడిపల్లి మేజర్ న్యూస్ డిసెంబర్ 16 :**పీర్జాదిగూడ సర్కిల్ మేడిపల్లి పర్వతాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొడిగె కృష్ణ గౌడ్ జన్మదినం సందర్భంగా మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిని కలవడం జరిగింది. అనంతరం పర్వతాపూర్ లోని కార్యాలయంలో బీఎస్కేజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మాజీ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు పాల్గొని బోడిగే కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో బీంరెడ్డి నవీన్ రెడ్డి. అనంత రెడ్డి, సుభాష్ నాయక్, సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి. యాసరం మహేష్, బండారు రవీందర్, కో ఆప్షన్ సభ్యుడు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ పెద్దలు పుర ప్రముఖులు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు, కాలనీవాసులు, బిఎస్ కేజీ యువసేన తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ఆక్రమించి మెట్ల నిర్మాణం

**ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు**

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ డిసెంబర్ :** సీసీ రోడ్డును ఆక్రమించి వేసిన ర్యాంపును తొలగించాలని ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజేష్‌కు ఫిర్యాదు అందింది. అంకుశాపూర్‌లోని ఓ వీధిలో పడిగం శ్రీనివాస్ అనే వ్యక్తి తన నూతనంగా చేపట్టిన ఇంటి మెట్లను సీసీ రోడ్డులో వేశారని స్థానికులైన దయానంద్, గణేష్, రాజు, సుజాత, గోపాల్, కుమార్ డిప్యూటీ కమిషనర్‌కు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. దీనిపై అనేకమార్లు డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పిట్టల రాజు పేర్కొన్నారు. ఇకనైనా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడ్డ వాహనాలకు ఈనెల 19న వేలం పాట

★వివరాలు వెల్లడించిన ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యనాథ్‌చౌహాన్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల పరిధిలో ఎక్సైజ్ దాడుల సందర్భంగా వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 19న ఉదయం 10-30 గంటలకు వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యనాథ్‌చౌహాన్ తెలిపారు. ఆసక్తి కలిగినవారు నిర్ణీత సమయానికి కార్యాలయానికి చేరుకొని ధారావత్ రుసుము చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈమేరకు మంగళవారం ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యనాథ్‌చౌహాన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వాహనాల వేలం పాట కార్యక్రమ వివరాలు వెల్లడించారు.




# మాడ్గుల మండలంలో గ్రామపంచాయతి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

▶▶ మండల వ్యాప్తంగా 3 ఏకగ్రీవ జి.పిలు మినహా మిగతా 30 జి.పిల ఎన్నికలకు 270 పోలింగ్ కేంద్రాలు, 270 పిఓలు, 336మంది ఓపిఓల కేటాయింపు

▶▶ అన్ని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి, సిబ్బంది చేరుకోవడం జరిగింది ▶▶ ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పోటీంగ్, తదుపరి ఫలితాల వెల్లడి

▶▶ వివరాలు వెల్లడించిన మాడ్గుల ఎంపిడిఓ, ఎన్నికల జిల్లా సహాయ అధికారిణి విజయలక్ష్మి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16):తెలంగాణ 2వ సాధారణ ఎన్నికల మూడో విడత పోలింగ్‌లో భాగంగా మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిలకు గాను హైకోర్టు ఉత్తర్వులతో నర్సంపల్లి గ్రామపంచాయతి ఎన్నిక వాయిదా పడగా కొర్రతాండ, పల్లెతాండ, సంద్రాల్లగడ్డ తాండలు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 30 గ్రామపంచాయతిలలో బుధవారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగనున్న సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాల ఎన్నికలకు 270 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయగా ఎన్నికల నిర్వాహణకు 270 పిఓలు, 336మంది ఓపిఓలను కేటాయించినట్లు మాడ్గుల



ఎంపిడిఓ, ఎన్నికల జిల్లా సహాయ అధికారిణి విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఎన్నికల ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు. మండల వ్యాప్తంగా 270 పోలింగ్ కేంద్రాలకు మంగళవారం సాయంత్రానికే పిఓలు, ఓపిఓలు, సిబ్బంది ఎన్నికల సామాగ్రితో సహా చేరుకోవడం జరిగిందని తెలిపారు.

# దోమలను నివారించాలని వినతి పత్రం



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16): దోమలను నివారించాలని జిహెచ్ఎంసి మణికొండ సర్కిల్ డిప్యూటి కమిషనర్‌ని కలిసి సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు బి. ఉపేంద్రనాద్ పలువురితో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇబ్రహీంబాద్ సరస్సు పరిసర ప్రాంతాల్లో తీవ్రంగా దొమల సమస్య ఉందని, యాంటి లార్వా చర్యలు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. అనంతరం డిప్యూటి కమిషనర్ మాట్లాడుతూ తాత్కాలికంగా అదనపు దొమల నివారణ యంత్రాలను ఏర్పాటు చేశామని, ఇబ్రహింబాగ్ సరస్సులో వాటర్ హైసింత్ తొలగింపు మరియు యాంటీ లార్వా స్ప్రేయింగ్ కోసం డ్రోన్ ద్వారా నిర్వహించేందుకు టెండర్ పిలిచినట్లు తెలిపారు. త్వరలో సమస్యకి పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్, వ్యవస్థాపక అధ్యక్షులు సీతారాం దూళిపాళ, రాజ్‌కుమార్, ధనరాజ్, గుట్టమొడ నరేంద్ర, కిరణ్‌యాలల, జైరాజ్, మల్లేష్, కందాడ ప్రవీణ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ పట్టణ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

▶▶ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి ▶▶ కడ్తాల్ నూతన సర్పంచ్ బిక్షపతిని సత్కరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): కడ్తాల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరిరెడ్డి , వార్డుసభ్యులు మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడ్తాల్ గ్రామపంచాయతి నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడ్తాల్ పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధికి, ప్రజాసేవకు ఎన్నికైన ప్రతినిధులు అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా కడ్తాల్ పట్టణంలో ప్రజలకు మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలతో పాటు పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని, అదే దిశగా గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే కడ్తాల్ పట్టణాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దవచ్చని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. గ్రామపంచాయతి నూతన పాలకవర్గం ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ,గురిగల్ల లక్ష్మయ్య కాంగ్రెస్ నాయకులు హన్మా నాయక్, బీచ్యనాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మాలే మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు జహంగీర్ అలీ, సత్యం యాదవ్, చందోజి, క్యామ శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, రాఘవులు సలీం, యూత్ కాంగ్రెస్ నాయకులు క్యామ రాజేష్,, వార్డుసభ్యులు మల్లయ్య, జాహంగిర్ బాబా, కర్రోళ్ల రమేష్, చేగూరి మహేష్, భానుకిరణ్, మంకీ మహేష్, ముత్తి కృష్ణ, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 16) : న్యాలట సర్పంచ్‌గా గెలుపొందిన బుచ్చయ్య, ఉపసర్పంచ్ అశోక్, వార్డు సభ్యులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శాలువతో సన్మానించి అభినందించారు. గ్రామాభివృద్ధి కృషి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, కుమార్ తదితరులు ఉన్నారు.

# చేగూరు చెరువులు, కుంటల లెక్కలు చెప్పండి

## ఆర్‌టిఐ ద్వారా మాజీ ఎమ్మెల్యే బక్కని దరఖాస్తు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 16): నందిగామ మండలంలోని చేగూరు గ్రామ పరిధిలో ఉన్న చెరువులు, శిఖం భూములు, పాటు కాలువలు, కుంటల పూర్తి వివరాలు ఇవ్వాలని కోరుతూ టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సమాచార హక్కు చట్టం ద్వారా నీటిపారుదల శాఖ అధికారులకు దరఖాస్తు చేశారు. ఇందుకు సంబందించిన ప్రతిని మంగళవారం ఆయన మీడియాకు విడుదల చేశారు. చెరువులు, కుంటల గ్రామంగా పేరు గాంచిన చేగూరు గ్రామంలో కాకతీయుల కాలంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా పాటుకాలువలు, చెరువులు పునరుద్ధరించారని మాజీ ఎమ్మెల్యే బక్కని పేర్కొన్నారు. ఆ తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నారా చంద్రబాబునాయుడు నీరు-మీరు కార్యక్రమం ద్వారా వాటర్‌షెడ్‌ల మంజూరు చేసి పాటు కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాదు జన్మభూమి కార్యక్రమం ద్వారా చెరువుల పూడిక తీత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమాలలో ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు సహితం పాల్గొన్నట్లు ఆయన గుర్తు చేశారు. గతంలో చేగూరు గ్రామంలోని భూముల వివరాల కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయగా కన్హాశాంతి వనంలోపల చెరువులు, కుంటలు ఉన్న భూములు



ఉన్నట్లు స్పష్టమవుతుందన్నారు. అయితే ప్రస్తుతం కన్హాశాంతి వనం చుట్టూ పెద్ద పెద్ద ప్రహారి గోడలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రహారీ లోపల ఉన్న చెరువులు, కుంటలు, పాటుకాలువల పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు చేగూరి గ్రామంలోగల చెరువులు, కుంటలు, పాటు కాలువలు, శిఖం భూముల వివరాలు ఇవ్వడంతో పాటుగా వాటిని పరిరక్షించాలని ఆయన కోరారు.

# ఒక్క ఓటుతో నార్లకుంట సర్పంచ్‌గా ఆంగోత్ రాంచందర్‌నాయక్ గెలుపు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): కడ్తాల్ మండలం నార్లకుంటతాండ గ్రామపంచాయతి సర్పంచ్‌గా బిఆర్ఎస్ బలపర్చిన ఆంగోత్ రాంచ ందర్‌నాయక్ ఒక్క ఓటుతో గెలుపొందారు. ఈ గ్రామపంచాయతిలో మొత్తం 462 ఓట్లు ఉన్నాయి. ఈనెల 14న తెలంగాణ సాధారణ ఎన్నికల రెండో విడత పోలింగ్ సందర్భంగా నార్లకుంటతాండ గ్రామపంచాయతిలో 423 ఓట్లు పోలవ్వగా వాటిలో ఆంగోత్ రాంచందర్ నాయక్‌కు 206 ఓట్లు రాగా, ప్రత్యర్థి అభ్యర్థి జటావత్ రమేష్‌కు 205 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా మూడు ఓట్లు నోటాకు, 9 ఓట్లు చెల్లనివిగా అధికారులు నిర్ధారించారు. దీంతో కేవలం ఒక్క ఓటుతో ఆంగోత్ రాంచందర్ నాయక్‌ను సర్పంచ్ పదవి వరించింది.

# అధైర్య పడవద్దు అండగా ఉంటా...

● కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి
● గెలుపొందిన వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం


వార్డు సభ్యులకు సన్మానం చేస్తున్న నారాయణరెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 16):**

రాజకీయంలో గెలుపులు, ఓటమిలు సహజమని, ఎవరు అధైర్యపడవద్దని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో గెలుపొందిన పంచాయతి వార్డు సభ్యులకు నారాయణరెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. పంచాయతి ఎన్నికల్లో ఓటమి పాలైనందుకు ఎవరు భాదపడవద్దని, తాను అండగా ఉంటానన్నారు. మును ముందు వచ్చె ఎన్నికల్లో తాము తప్పకుండా విజయం సాధించడం జరుగు తుందన్నారు. గెలుపొందిన వార్డు సభ్యులు నర్సిములు, చంద్రయ్య, రత్నయ్య, ఆనంతలకు నారాయణరెడ్డితో పాటు గ్రామ పెద్దలు శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గోన్నారు.

# కష్టంలో ఉన్న కుటుంబాలకు ఎస్వైఆర్ ఫౌండేషన్ చేయూత

## ఆర్థిక సాయం అందజేసిన సామల సందీప్ రెడ్డి



ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16) : పేద కుటుంబాలకు అండగా నిలవడమే ఎస్వైఆర్ ఫౌండేషన్ ధ్యేయమని ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి తెలిపారు. జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ పోచారం సర్కిల్ పరిధిలోని కొరేముల గ్రామానికి చెందిన రాధారం సందమ్మ, వెంకటాపురానికి చెందిన నీరుడి మంజుల ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున మొత్తం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ... అనుకోని దుర్ఘటనలతో కుటుంబ పెద్దలను కోల్పో యిన వారు తీవ్ర మానసిక వేదనకు గురవుతారని పేర్కొన్నారు. అలాంటి సమయంలో అందించే చిన్న సహాయం కూడా వారికి పెద్ద భరోసాగా మారుతుం దని అన్నారు. బాధితుల కన్నీళ్లు తుడిచే సేవే నిజమై న సేవ అని పేర్కొంటూ, ఎస్వైఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కోళ్ల యాదగిరి, సామల కొండల్ రెడ్డి, ఎస్వైఆర్ ఫౌండేషన్ సభ్యులు, టీం ఎస్ఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్సీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా...

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16):**





పేస్-3 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం జిల్లాలోని పలు డీఆర్సీ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమీక్షించే లక్ష్యంతో ఈ పర్యటన చేపట్టారు. ముఖ్యంగా కుల్కచర్ల, దోమ, పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీఆర్సీ కేంద్రాలలో ఎస్పీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా ఎన్నికల నిర్వహణ అధికారులు మరియు పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు మరియు తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కీలక ప్రక్రియలన్నీ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, పటిష్టమైన భద్రత మధ్య జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు మరియు ఇతర ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, కేంద్రాలలో పటిష్టమైన పోలీస్ పహారా మరియు ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా ఏర్పాటుపై పోలీస్ అధికారులతో చర్చించి తగిన సూచనలు అందించారు.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16):**

చేవెళ్ల మండలం న్యాలట గ్రామ సర్పంచ్‌గా ఇటీవల పోటీ చేసి ఓడిపోయిన మాజీ ఎంపిటిసి ఎల్లయ్య మంగళవారం తన అనుచరులతో బీఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గ్రామ అభివృద్ధికి సహకార అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాని జంగయ్య తాళపల్లి నర్సింలు, తాళపల్లి నరేందర్, సుదర్శన్, సంజీవ, శ్రీనివాస్, గోపాని పద్మారావు, ఆలూరు శ్రీనివాస్, రాజు, పెద్దోళ్ల వెంకటేష్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, నర్సింలు తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన ఎల్లయ్య

# పామేన వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...

● మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి


సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16):**

చేవెళ్ల మున్సిపల్ వార్డులోని పామేన వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పామేన మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని పామేనా వార్డులో రూ. 30 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ....ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో పామేన వార్డును అభివృద్ధి చేస్తానని చెప్పారు. మున్సిపల్ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు వార్డులోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్డు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి సమస్యలను తీరుస్తామన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యేతో చొరవతో నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తామన్నారు. సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి, గోపాల్, మాజీ సర్పంచ్, పూడూరి సత్తయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, నాయకులు దావల్ గారి శ్యామ్ రెడ్డి, బ్యాగరి విజయ్, బక్క రాములు, తుమ్మలపల్లి వినోద్ కుమార్, తోల్కట్ట మహేందర్ రెడ్డి, బి, జంగయ్య, అక్నాపురం ప్రతాపరెడ్డి, సి బుచ్చయ్య, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిని కలసిన గాజీపూర్ నాయకులు


మహేందర్‌రెడ్డికి సన్మానం చేసిన గాజీపూర్ నాయకులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 16):** పెద్దేముల్ మండల గాజీపూర్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందం రెడ్డిని కలిశారు. గాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బలపరచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి హేమలత లాల్‌రెడ్డి పంచాయతి ఎన్నికల్లో ఘణ విజయం సాధించడంతో గాజీపూర్ గ్రామానికి చెందిన నాయకులు పట్లోళ్ల లాల్‌రెడ్డి, మాజీ మండల కో- ఆక్షన్ సభ్యుడు నషీర్, తడకల శ్రీనివాస్‌రెడ్డి, గౌస్,పటోళ్ల విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గోని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు. ప్రజలతో మమేకం అవ్వాలని, ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని పెర్కోన్నారు. అవసరం అయిన నిధులు తాము అందించేందుకు ఎల్ల వేళలా సిద్దంగా ఉంటానని మహేందర్‌రెడ్డి హమి ఇచ్చారు.

## వ్యక్తి కనబడుటలేదు


సాలె రమేష్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామానికి చెందిన సాలె రమేష్ అలియాజ్ బ్రిడ్జి కింది రమేష్ తండ్రి పెంటయ్య (36) మిస్సింగ్ అయినట్లు వికారాబాద్ సీఐ ఒక ప్రకటనలో తెలిపారు. రమేస్ కూలి పని చేసుకుంటూ వికారాబాద్ మండలంలోని శివ రెడ్డి పేట గ్రామంలో నివాసం ఉంటున్నాడని ఈ వ్యక్తి తన పనిమీద ఈ నెల 03 నాడు ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదని అతని భార్య బ్రిడ్జి కింది లలిత ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ వ్యక్తి గురించి ఎలాంటి సమాచారం తెలిసిన 8712670030, 8712670031 ఈ నెంబర్‌లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# సాయిరాం నగర్ కాలనీకి ఊరట - "కాలినడక ఇబ్బందులకు పరిష్కారం.. "



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16):సాయిరాం నగర్ కాలనీ ఫేజ్%-%1 వాసులకు ఎంతో కాలంగా ఉన్న ఒక ప్రధాన సమస్యకు పరిష్కారం లభించింది. రోజూ కాలినడకన వెళ్లాల్సి వస్తున్న ఇబ్బందులకు ముగింపు పలికిన ఈ నిర్ణయం కాలనీ ప్రజలకు పెద్ద ఊరటగా మారింది.మిధాని డిపో పరిధిలో సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి సర్వే నిర్వహించిన డిపో కంట్రోలర్ స్వామి గౌడ్, అలాగే బృందావన్ కాలనీ నివాసి, మిధాని ఉద్యోగి బ్రహ్మచారి చొరవతో ఈ సమస్యకు పరిష్కారం సాధ్యమైంది. వారి కృషితో కాలనీ వాసులకు అవసరమైన సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.ఈ సందర్భంగా సాయిరాం నగర్ కాలనీ ఫేజ్%-%1 వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున సంబంధిత అధికారులకు కాలనీ సభ్యులందరూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన ఈ చర్య అందరికీ ఆదర్శంగా నిలిచిందని కాలనీ వాసులు ప్రశంసించారు.

# గ్రామపంచాయతి పాలకవర్గ అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే..

- మండలంలోని 30 గ్రామపంచాయతిలలో సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు ఎన్నికలు
- తాయిళాలు, ప్రలోభాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో బిజీ బిజీగా అభ్యర్థులు
- గ్రామపంచాయతి పీఠంపై ఓటర్లు ఎవరిని కూర్చొబెడతారోనని స్థానికుల్లో తీవ్ర ఉత్కంఠ




మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16):మాడ్గుల మండలంలోని 30 గ్రామపంచాయతిల సర్పంచ్‌లు, వార్డుసభ్యుల స్థానాలకు మంగళవారం పోలింగ్ జరుగనుంది. రిజర్వేషన్ల ఖరారు మొదలు ఈనెల 15న సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగిసేవరకు ఆయా జి.పిల్లో బరిలో ఉన్న సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నానా యాతన పడగా ఎన్నికల కోడ్ నేపధ్యంలో మంగళవారం ఉదయం నుండే వివిధ గ్రామాలలో అభ్యర్థులు, వారి కుటుంబీకులు విడి విడిగా ఓటర్లను కలిసి తమకే ఓట్లు వేయాలని అభ్యర్థించారు. కొందరు అభ్యర్థులైతే గ్రామాల్లో కాకుండ వ్యవసాయ పొలాల్లో పనులు చేసుకుంటున్న మహిళలు, రైతుల వద్దకు వెళ్ళి బుధవారం జరిగే ఎన్నికల్లో తమకే ఓట్లు వేయాలని అభ్యర్థించినట్లు తెలిసింది. అంతేకాకుండ పోలింగ్‌కు కేవలం గంటల వ్యవధే ఉండడంతో మంగళవారం రాత్రి ఓటర్లకు మధ్యం, డబ్బులు పంపిణీ చేసేందుకు కొందరు అభ్యర్థులు, వారి అనుచరగణం ముమ్మరంగా ప్రయత్నించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఓటర్లు గతంలో కంటే ప్రస్తుతం తెలివిగా వ్యవహరిస్తున్నారని, తమవద్దకు ఏ అభ్యర్థి వచ్చినా మీకే మా ఓట్లు అనిచెప్పి వారిచ్చే కానుకలు తీసుకొని తమకు నచ్చినవారికే ఓట్లు వేస్తున్నారని , మాడ్గుల మండలంలో వివిధ గ్రామపంచాయతిల సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులు ఓటర్లకు తాయిళాలు, వేలల్లో డబ్బుల వంటి ప్రలోభాలతో మచ్చిక చేసుకోవాలన్న పాచిక ఫలిస్తుందా లేదా అన్నది బుధవారం సాయంత్రానికి తెలుస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా మాడ్గుల మండలంలో గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛణీయ ఘటనలు చోటుచేసుకోకుండ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ పూర్తయితే బాగుంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# నేడే మూడో విడత పోలింగ్.. ఓటింగుకు సర్వం సిద్ధం



- ఏర్పాట్లు పూర్తిచేసిన ఎన్నికల అధికారులు
- ఉదయం 07:00 నుంచి మధ్యాహ్నం 01:00 వరకు పోలింగ్
- 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం
- పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా పోలీసుల బందోబస్తు



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16) : మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలో 13 గ్రామాలలో నేడు ఎన్నికల జరగనున్నాయి. ఇది వరకే పిగిలిపూర్ గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా .. కోట ప్రభాకర్ రెడ్డి సర్పంచిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ధృవీకరించారు. ఎన్నికల అధికారులు ఎన్నికకు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉదయం 07:00 గంటల నుంచి ప్రారంభం కానున్న ఓటింగ్ మధ్యాహ్నం 01:00 వరకు జరగనుంది. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని 13 గ్రామాలలో 148 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో 400 మంది పోలింగ్ సిబ్బంది పాల్గొనగా, 300 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపులను ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో అభ్యర్థులకు సంబంధించిన ఏజెంట్లు కూర్చునేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఓటు వేసే ఓటరు తప్ప మిగతావారు మార్కింగ్ దాటి లోపలికి ప్రవేశించకూడదని అధికారులు హెచ్చరించారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అభ్యర్థులు సమన్వయం పాటించి ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించాలని పోలీసులు సూచించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎట్టి పరిస్థితులలో అభ్యర్థులు ప్రచారం నిర్వహించకూడదని హెచ్చరించారు. చలి తీవ్రత నేపథ్యంలో ఉదయం 07: 00 ప్రారంభమయ్యే ఎన్నికల్లో ఓటర్లు తక్కువ సంఖ్యలో హాజరయ్యే ఆకాశం ఉంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 9 గంటల తర్వాతనే ఓటింగ్ పుంజుకునే అవకాశం ఉంది. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల సౌకర్యార్థం టెంట్లు, వాటర్ సౌకర్యం, ఆరోగ్య బృందాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఏజెంట్లు గందరగోళం సృష్టించకుండా సహకరించాలని ఎన్నికల అధికారులు కోరారు. కాగా మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల కౌంటింగ్ ప్రారంభం కానుండగా నాలుగు గంటల వరకు వార్డుల లెక్కింపు పూర్తయ్యే అవకాశం ఉంది. అలాగే సాయంత్రం 6 గంటల వరకు చిన్న గ్రామ పంచాయతీల తుది ఫలితం అవకాశముండగా, మేజర్ గ్రామపంచాయతీలు తుది ఫలితం వచ్చేందుకు రాత్రి పొద్దు పోయేవరకు కౌంటింగ్ జరగనున్నది. మరో కొన్ని గంటల్లో అభ్యర్థుల భవితవ్యం తేల నుండడంతో ఉండడంతో ఒక వారం రోజులుగా ఓటర్లను ప్రసన్నం చేసుకున్న అభ్యర్థుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి. ఓటర్ తీర్పు ఎలా ఉండనుందో మరి కొన్ని గంటలు వేసి చూడక తప్పదు.

# బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి : అందేలా శ్రీరాములు యాదవ్



**కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి**

కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబరు 16):గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయుచున్న మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరు, మహేశ్వరం మండలాల్లో సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శ్రీరాములు మంగళవారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే సాధ్యమవుతుందని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనతో గ్రామాల్లో రహదారులు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే రైతుకు రైతు వేదిక, క్రీడా ప్రాంగణాలు, వీధి దీపాలు, పల్లె ప్రకృతి వనాలు, స్వచ్ఛభారత్‌లో భాగంగా మరుగుదొడ్లు వంటి సుమారు 46 కేంద్ర పథకాలతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. అందుకే గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం బీజేపీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకోవాలని కోరుతూ, మెజారిటీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# కడ్తాల్ సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తా

- తనపట్ల నమ్మకంతో ఓట్లువేసి సర్పంచ్‌గా గెలిపించిన గ్రామస్థులు, నాయకులందరికి కృతజ్ఞతలు
- కడ్తాల్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన రాయికంటి బిక్షపతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): రాష్ట్ర రాజధానికి చేరువలో ఉన్న కడ్తాల్ గ్రామపంచాయతిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషిచేస్తానని ఈనెల 14న జరిగిన సాధారణ ఎన్నికల్లో కడ్తాల్ సర్పంచ్‌గా గెలుపొందిన రాయికంటి బిక్షపతి అన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కాంగ్రెస్ అగ్రనేతల సహకారంతో కడ్తాల్ గ్రామపంచాయతిలో ప్రజాసమస్యల పరిష్కారం, అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్రంలో ఉత్తమ గ్రామపంచాయతిగా కడ్తాల్‌ను తీర్చిదిద్దనున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు నూతన సర్పంచ్ రాయికంటి బిక్షపతి మంగళవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

# టంగుటూరులో మారయ్య స్వామి ఆలయాన్ని దర్శించుకున్న సర్పంచ్ బద్దం హరిత కృష్ణారెడ్డి

-ఆలయానికి రెండు కిలోల వెండి బహుకరణ

-సర్పంచ్ గెలుపుతో ఆలయంలో మొక్కు చెల్లించుకున్న అభిమాని



శంకరపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 16) మండలంలోని టంగటూరు గ్రామంలో అత్యధిక మెజార్టీతో సర్పంచ్గా గెలుపొందిన బద్దం హరిత కృష్ణారెడ్డి, గ్రామంలోని మారయ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. హరిత కృష్ణారెడ్డి గ్రామంలో అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గెలుపొందినందుకు ఆయన అభిమాని నరేంద్ర చారి ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ ఏకతాటిపై గ్రామ అభివృద్ధి కోసం హరిత కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. హరిత కృష్ణారెడ్డి ఎన్నికల్లో గెలవాలని తాను ప్రతిరోజు ఆలయంలో మొక్కుకునేవాడనని, అందుకే ఆలయంలో మొక్కు తీర్చుకున్నానని అన్నారు. హరిత కృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రామానికి సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో తనను గెలిపించుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. టంగుటూరు గ్రామ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మేము ఎప్పుడు అంజన్న వెంబడే..

- అంజన్న మా తండ్రి లాంటి వారు.. - చింతకుంట తండా సర్పంచ్ దేవి రామ్ చరణ్...

- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు..




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:16): మండల పరిధిలోని చింతకుంట తండా సర్పంచ్ దేవి రామ్ చరణ్ మరియు వార్డు సభ్యుల తో కలిసి రాష్ట్ర తెలంగాణ భవన్ లో కే. టీ. అర్ ను కలిశారు. సర్పంచ్ దేవి రామ్ చరణ్ మాట్లాడుతూ గత కాంగ్రెస్, టీ డీ పీ. ప్రభుత్వ అయాయములో తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని రామ్ చరణ్ దుయ్యబట్టారు. అనంతరం తారక రామారావు సర్పంచ్ రామ్ చరణ్ ను, వార్డు సభ్యుల ను ఘనంగా సన్మానించారు. నేను మి వెంబడే ఉంటానని హామీ ఇచ్చారు అని రామ్ చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో పాటు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రేటర్ విస్తరణ ప్రజాహితమే...

● శాస్త్రీయంగా వార్డ్ విభజనతోనే సమగ్ర అభివృద్ధి ● జనాభా దామాషా పద్ధతి తప్పనిసరి ప్రజాభ్యంతరాలకు ప్రభుత్వ గౌరవం అవసరం ● డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 16):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శివారు మున్సి పాలిటీల విలీనం ప్రజాహితానికి అనుకూలమైన నిర్ణయమేనని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. అయితే అభివృద్ధి సుస్థిరంగా కొనసాగాలంటే జనాభా దామాషా పద్ధతిలో, శాస్త్రీ యంగా వార్డ్ల విభజన చేయాల్సిన అవసరం ఉంద ని మంగళవారం రోజు స్పష్టం చేశారు. ప్రజల అవసరాలు, భౌగోళిక పరిస్థితులు, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని వార్డ్ల పునర్వ్యవస్థీకరణ జరిగితేనే నగరాభివృద్ధి సమగ్రంగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజాభిప్రాయాలను గౌరవిస్తూ ప్రణాళికలు రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని అన్ని నియో జక వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో అభ్యంతరాలు వస్తున్నాయని, వాటిని అధికారులు సీరియస్‌గా పరిశీలించి తగిన సవరణలు చేయాలని వజ్రేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ తరపున జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ అర్వీ కర్ణన్ (ఐఏఎస్) లకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న అభ్యంతరాలను గమనించిన ప్రభుత్వం ఇప్పటికే అభ్యంతరాల స్వీకరణ గడువును పొడిగించడం సానుకూల చర్య అని అన్నారు. అలాగే గ్రేటర్ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు ఈ అంశంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో స్వాగతిస్తున్నారని, అయితే కొన్ని చోట్ల కనిపించిన లోపాలను సవరించాలని కోరుతున్నారని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు.

ప్రజాభిష్టానికి అనుగుణంగా పనిచేసే ఈ ప్రజాప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పూర్తిస్థాయి లో గౌరవిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

# దౌలాపూర్ రక్త మైసమ్మ దేవాలయంలో నూతన సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం

**తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప**




యాలాల మేజర్ న్యూస్:(డిసెంబర్16) తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప కుమారుడు అఖిలేష్ జన్మదినం పురస్కరించుకుని దౌలాపూర్ రక్త మైసమ్మ దేవాలయంలో తాండూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆలయానికి విరాళంగా రెండు సిమెంట్ బెంచీలు,అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భం గా శరణు బసప్ప మాట్లాడుతూ.. తాండూర్ లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రతి నెల రెండవ గురువారం,నాలుగవ గురువారం తాండూరు రెయిన్బో ఆసుపత్రి ద్వారా ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.ఈ అవకాశాన్ని తాండూర్ ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు దౌలపూర్ సర్పంచ్ పెట్లోళ్ళ విజయ నిర్మల శ్రీనివాస్ యాదవ్,తిమ్మాయిపల్లి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి,దుబ్ చర్ల సర్పంచ్ మల్లారెడ్డి లను క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాండూర్ లైన్స్ క్లబ్ కార్యదర్శి మంకల్ నటరాజ్,జిల్లా చైర్మన్ సల్ల దామోదర్, ఉపాధ్యక్షులు వీరప్రసాద్,మాజీ అధ్యక్షులు గోపాలకృష్ణ యాదవ్,జిల్లా చైర్మన్ వై బసనప్ప,సభ్యులు,దుబ్ చర్ల సర్పంచ్ ఎల్ యన్ మల్లారెడ్డి, సభ్యులు భోజిరెడ్డి యాలాల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అయ్యాగళ్ళ భీమయ్య, దౌలాపూర్ సర్పంచ్ పెట్లోళ్ళ విజయ నిర్మల శ్రీనివాస్ యాదవ్,తిమ్మాయి పల్లి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, బోడంపల్లి నర్సిములు,బెల్కటూరు మాజీ ఉప సర్పంచ్ నాగరాజు, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణ సేవలు అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి**



**వికారాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 16):** ఆసుపత్రుల్లో మాతా శిశు సంరక్షణ సేవలు తప్పనిసరిగా అందించడమే కాకుండా వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణ కుమారి పేర్కొన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు ప్రోగ్రాం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ సేవలు తప్పనిసరిగా అందించడమే కాకుండా వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని, సిజేరియన్ ప్రసవాలను తగ్గించి సాధారణ ప్రసవాలు జరిగే విధంగా అవగాహన కల్పించాలని, సిజేరియన్ ప్రసవాలు అధికంగా చేస్తున్న ఆసుపత్రులలో అందుకు గల కారణాలను ఆడిట్ చేయాలని సూచించారు. జిల్లాలో చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నప్పటికీ వాటి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయడం లేదని ఇకనుండి ఎలాంటి అలసత్వం వహించకుండా వెంటనే నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అన్ని రకాల సేవలు, వాటి నమోదును పర్యవేక్షించాలని సూచించారు మరియు 2027 నాటికి కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా డిసెంబర్ 18 నుంచి 31 వరకు కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమం జరుగుతుందని, జిల్లా పరిధిలోని 734 మంది ఆశా కార్యకర్తలు వారి పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి కుష్టివ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించడం కోసం సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ పవిత్ర, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ పద్మ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న డిఎంహెచ్ఓ స్వర్ణకుమారి, వైద్య సిబ్బంది

## డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా..



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)** గ్రామ పంచాయతీ ఫేస్-3 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా కుల్కచర్ల డీఆర్‌సీ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమీక్షించే లక్ష్యంతో ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఎన్నికల నిర్వహణ అధికారులు మరియు పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు మరియు తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కీలక ప్రక్రియలన్నీ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, పటిష్టమైన భద్రత మధ్య జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు మరియు ఇతర ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, కేంద్రాలలో పటిష్టమైన పోలీస్ పహారా మరియు ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా ఏర్పాటుపై పోలీస్ అధికారులతో చర్చించి తగిన సూచనలు అందించారు.

రేవుపెద్దేముల్‌లో శంకర గురుస్వామి ఇంటివద్ద

## అయ్యప్ప స్వామి పడిపూజ

● అందరు ఆహ్వానితులే...



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16):** ఈ నెల 18న (గురువారం) పెద్దేముల్ మండల కేంద్రంలోని డాక్టర్ శంకర్ గురు స్వామి నివా సంలో అయ్యప్ప పడిపూ జ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద ని మాల దారణ వేసుకున్న ప్రతి ఒక్క అయ్యప్ప స్వాములతో పాటు మాజీ అయ్యప్ప స్వాములు, గ్రామ పెద్దలు, ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని శంకర్ గురుస్వామి కోరారు. మాలదారణ వేసుకున్న సందర్భంగా అయ్యప్ప స్వామి పడి పూజ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గురువారం ఉదయం 11 గటలకు అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం ఇంటి వద్ద ప్రారంభం అవుతుందని అందరు అయ్యప్ప స్వామి పడిపూజల్లో పాల్గొని అయ్యప్ప స్వామి పడిపూజను విజయవంతం చేయాలని కోరారు.

## సర్పంచ్‌గా ఆశీర్వదించండి...

● గ్రామ రూపురేఖలు మార్చేస్తా..!

● గడిసింగాపూర్ సర్పంచ్ అభ్యర్థి పుల్లాకి జ్యోతి....



**పరిగి. మేజర్ న్యూస్ (డిసెంబర్ 16).** గడిసింగపూర్ గ్రామపం చాయతీ ప్రజలం దరూ నిండు మనసుతో ఆశీర్వదించి సర్పంచిగా తమను గెలిపిస్తే గడిసింగ పూర్ గ్రామ రూపురేఖలు మార్చేస్తానని బిఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పుల్లాకి జ్యోతి తెలిపారు. గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎంపీపీగా పని చేసిన అనుభవంతో సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఒక ప్రణాళిక తయారు చేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గడిసింగపూర్ గ్రామపంచాయతీ ప్రజలందరూ పార్టీలకతీతంగా ఆలోచించి తనకు సర్పంచ్‌గా అవకాశం కల్పించాలని కోరారు. సర్పంచిగా తమను ఆశీర్వదిస్తే నిరంతరం అందుబాటులో ఉండి సేవలందిస్తామని పేర్కొన్నారు.



# రిలే దీక్షలు కాదు నిరాహారదీక్ష చేస్తాం

## -వెంటనే 100 పడకల ఆసుపత్రి ప్రారంభించాలి : మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

**చేవెళ్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)**వంద పడకల ఆసుపత్రి కోసం అమర నిరాహారదీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం డిమాండ్ చేశారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేవెళ్లలో 100 పడకల ఆసుపత్రికి రూ.17.50 కోట్లు మంజూరైన రెండేళ్లవుతున్న పనులు చేపట్టకపోవడం విడ్డురంగా ఉందన్నారు. ఇప్పటి వరకు కనీసం భూ సేకరణ చేపట్టకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 100 పడకల ఆసుపత్రి కోసం రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. వెంటనే స్థల సేకరణ చేపట్టి 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు, రిలే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే 100 పడకల ఆసుపత్రిపై ప్రారంభించకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్, యువ నాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి, నాయకులు ఆంజనేయులు గౌడ్, శర్వలింగం, వెంకట్ రెడ్డి, జై శంకర్, ఇంద్రసేన రెడ్డి, సత్యనారాయణ, అశోక్, శ్రీనివాస్, పాగా వెంకటేష్, తిరుపతి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అభిషేకర్ రెడ్డి, రాజు, మహేందర్ రెడ్డి, గణేష్, మిట్టు, శివ, తదితరులు పాల్గొన్నారు.



# ఆరుట్ల స్కూల్‌ను పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి





రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): 2022-23 సంవత్సరంలో ప్రైమినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియాలో చోటు దక్కించుకున్న ఆరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ స్కూల్‌ను మోడల్ స్కూల్‌గా ఎంపిక చేశారు. జిల్లా పరిషత్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, పీ ప్రైమరీ స్కూళ్లు అనీ ఒకే ప్రాంగణలో ఉండటంతో ఈ స్కూల్‌ను మోడల్ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేశారు. పాఠశాల ఆవరణంలో ఇంటర్నల్ రోడ్లు, ప్రవహరీ గోడ, క్రీడ స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పాఠశాల ఆవరణంలో చేపట్టిన పనులను, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట డీఈవో సుశీందర్‌రావు, ఆర్డీవో అనంతరెడ్డి, తదితరులున్నారు.

# గోటూరి రాంచంద్రయ్యను అభినందించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



రంగారెడ్డి/చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన గోటూరి రామచంద్రయ్యగౌడ్‌ను ఎమ్మెల్యే కాలె యాదయ్య మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రావులపల్లి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, ఉప సర్పంచ్ అనూష అంజన్‌కుమార్, వార్డు సభ్యులు మల్లీశ్వరి హనుమంత్, కౌకుంట్ల జ్యోతి వెంకటేష్, కుమ్మరి గోపాల్, మాజీ ఉప సర్పంచ్ నాగిరెడ్డి, ప్రకాశ్‌గౌడ్, మాజీ పంచాయతీ సభ్యులు హన్మంత్‌రెడ్డి, కావలి సత్యనారాయణ పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్షరర్ల నియామకాల్లో ఎన్నోన్నో అక్రమ, అవక తవకలు...

## - నోడల్ అధికారి శంకర్ నాయక్‌పై విచారణ చేపట్టాలి : జాతీయ బీసీ సంఘం కార్య వర్గ మెంబర్ రాజ్ కుమార్ డిమాండ్



**తాండూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16):** వికారాబాద్ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల నియామకాల ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు, అన్యాయాలు జరుగుతున్నాయని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం నాడు తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బీసీ ప్రతినిధులు, యువ నాయకులతో కలిసి డిప్యూటీ తాసిల్దార్ లితమ్మ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు మహేష్‌తో పాటు పలువురు గెస్ట్ లెక్చరర్లు గత ఐదు నుండి పది సంవత్సరాలకు పైగా నిరంతరంగా సేవలు అందించినప్పటికీ, తాజా నియామకాలలో ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండా ఉద్యోగాల నుంచి తొలగించబడ్డారని తెలిపారు. సీనారిటీ, అనుభవం, అర్హతలను పక్కనపెట్టి పారదర్శకత లేకుండా నియామకాలు జరిగాయని రాజ్ కుమార్ విమర్శించారు,దీని వల్ల గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల కుటుంబాలు ఆర్థికంగా,మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియామకాల ప్రక్రియలో జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్ పాత్రపై అనుమానాలు ఉన్నాయని ఆయన ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా ఎంపికలు జరిగాయని ఆరోపించారు,కావున నోడల్ అధికారి శంకర్ నాయక్ పాత్రపై తక్షణమే విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్యాయంగా తొలగించబడిన అనుభవజ్ఞులైన గెస్ట్ లెక్చరర్లను వెంటనే తిరిగి నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యదర్శి సయ్యద్ శుకూరు,జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్,బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి జగదీశ్వరి, బీసీ ప్రతినిధులు కే.ఎన్. రాజు, సి.హెచ్. జోసఫ్, బాబా గౌడ్, బషీరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షులు నరేందర్, బీసీ యువ నాయకులు టైలర్ రమేష్, యాసర్, అంతరం ప్రవీణ్, రాజు గౌడ్, నాగరాజు, శ్రీనివాస్, రాము, చిన్న నాయీ, రమేష్, వివేక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తేపూర్ గ్రామాభివృద్ధికి కృషి

## మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



రంగారెడ్డి/చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16) చేవెళ్ల మండలం బస్తేపూర్ గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన లక్ష్మి, వార్డు సభ్యులను మంగళవారం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం శాలువాతో సన్మానించి అభినందించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సహకారంతో బస్తేపూర్ గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. బీజేపీ నుంచి సర్పంచ్‌లుగా గెలుపొందిన వారికి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రూ. 10 లక్షలు ఎంపీ నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. బస్తేపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### 20న నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)శంకర్పల్లి మండలంలో ఆదివారం జరిగిన ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు ఆయా గ్రామ పంచాయతీలలో ప్రమాణ స్వీకారాలకు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీల కార్యదర్శిలను ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ఆదేశించారు. ఈనెల 20వ తేదీన గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేస్తున్న ప్రమాణ స్వీకారాలకు సర్పంచులను, వార్డు సభ్యులను కార్యదర్శులు ఆహ్వానించాలని అన్నారు. సర్పంచ్లకు, వార్డు సభ్యులకు సమావేశం కూడా నిర్వహించాలని తెలిపారు.

# మణికొండలో డివిజన్లు పెంచాలి



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16)ఃమణికొండ మున్సిపాలిటీని జిహెచ్‌ఎమ్‌సిలో చె ర్చినపుడు రెండు డివిజన్‌లుగా ఇవ్వబడ్డాయని, ఓటర్లు, జనాభని దృష్టిలో ఉంచుకొని కనీసం 3,4 డివిజన్‌లు చేయాలని మంగళవారం మణికొండ మున్సిపల్‌లోని కాంగ్రెస్ నాయకులు ఈ. గంగాధర్ జిహెచ్‌ఎమ్‌సి డిప్యూటి కమిషనర్ శంకర్‌కి వినతి పత్రం అందజేశారు.

# ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్లో బ్యాంకింగ్, ఫైనాన్స్‌పై అకడమిషియన్ల ప్రాక్టీషనర్ల సదస్సు











శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 16) హైదరాబాద్ లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 15-16,2025 తేదీలలో రెండు రోజుల పాటు బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్ పై అకాడమిషియన్లు-ప్రాక్టీషనర్లపై ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్లో సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సును ఇక్ఫాయ్ చాన్సులర్ పద్మ విభూషణ్ డా. సి. రంగరాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాత్మక మార్పులపై లోతైన అవలోకనం అందించారు. ఆర్థిక మధ్యవర్తులుగా బ్యాంకులు నాలుగు కీలక మార్పులను ఎదుర్కొంటాయని తెలిపారు. ఆస్తి మార్పిడి, పరిమాణ మార్పిడి, కాలపరిమితి మార్పిడి, మరియు ప్రమాద మార్పిడి, ఆర్థిక సంస్థల పనితీరును వాటి ఆపరేషనల్ ఖర్చులు మరియు అలోకేటివ్ రుణాల సమాన పంపిణీ ఆధారంగా అంచనా వేయాలని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఫౌండర్ సీఈవో శ్రీ రాజేష్ బన్సల్ మాట్లాడుతూ బిలియన్ మంది భారతీయుల కోసం ఏఐని కార్యరూపంలోకి తేవడం అనే అంశంపై మాట్లాడారు. జంజెడ్ మరియు మిలేనియల్స్ వంటి డిజిటల్ నేటివ్ తరాలు ఆర్థిక ప్రవర్తనను మరియు అంచనాలను పునర్వ్యాఖ్యిస్తున్నాయని అన్నారు. ప్రస్తుత భారత దేశంలో 35 శాతం మాత్రమే డిజిటల్ బ్యాంకింగ్ ను సక్రమంగా వినియోగిస్తున్నారని, కెన్యామంటే చిన్న ఆర్థిక వ్యవస్థలో ఈ స్వీకరణ శాతం మరింత ఎక్కువగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ సాంబమూర్తి, ప్రొఫెసర్ శోభారాణి యశస్వి, ఐ సి ఫై సొసైటీ,ఇక్ఫాయ్ రిజిస్ట్రార్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, డైరెక్టర్ వేణుగోపాలరావు, మహేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోటిరెడ్డి, వైస్ ఛాన్సర్ అనిత, చైర్ పర్సన్ రామన్ తదితరులు పాల్గొన్నారు.



స్వర రంజని సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సరిగమలు గలగలలు - సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభలో జరిగింది.ఏ.సౌమిత్రి ( వ్యవస్థాపక అధ్యక్షులు) ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది.లక్ష్మీ శాంతి ఆర్.జ్యోతి శారద లీజీ రాణి మధుసూధన్ రావు శ్రీనివాసులు రవి మన్యు - పాటలు పాడారుసింగర్స్ ను సత్కరించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్




టీజీఎస్పీడీసీఎల్ అధికారులు బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా పాపిరెడ్డి నగర్ లోని పలు వీధులలో స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె కేబులింగ్ వంటి వాటిని పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామని డిఈ జన ప్రియ, ఏఇ పీరు నాయక్ లు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి తిరిగి తెలియజేశారు. కార్యక్రమంలో లైన్ మెన్ లు తులసీ రామ్,మణికంఠ లతో పాటు సీనియర్ నాయకులు వావిల్ల బుగ్గయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, రాములు, సునీల్ ఇతరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో ఎస్పీ బాలు విగ్రహానికి పాలాభిషేకం



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : న్యూ ఢిల్లీ తెలంగాణ భవన్ లో గాయకుడు ఎస్ పి బాలు విగ్రహానికి సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ రవీంద్ర భారతిలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఆవిష్కరణ చేయడం తెలుగువారికి గర్వకారణంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ నేషనల్ ప్రెసిడెంట్ లాక వెంగారావు యాదవ్ , మత్త సురేష్ యాదవ్ , దుర్గ బాబు, పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా.. వెంకటేశ్వర కాలనీ ముఖ ద్వారం ప్రారంభోత్సవం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవం సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కాలనీ వాసులు, వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ విరాళం అందజేశారు. వేదపండి తులు ఆశీర్వాదం నడుమ, కాలనీవాసులు కార్పొరేటర్ ను పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు.కాలనీ అభివృద్ధికి, ఆలయాల పురోభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారం ఉంటుందని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, మూర్తి, బాలాజీ, మౌలాలి ఆస్థాన అర్చకుడు నాగరాజు, స్వామి, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టాలి : నందికంటి శ్రీధర్, బీఆర్ఎస్ నేత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కొత్త ఏడాది 2026లో ఎప్పుడైనా గ్రేటర్ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందునా, మీరంతా ఇప్పటి నుంచే ప్రజాక్షేత్రంలో ఉండి కాంగ్రెస్ ప్రభు త్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని బీఆర్ఎస్ నేత, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ సూచించారు. మల్కాజిగిరి నియో జకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆయన ను కలిశారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో ఏర్పడిన కొత్త డివిజన్ లు, పాత డివిజన్ల విభజనపై చర్చిం చారు. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే మీరంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. 2026. కొత్త ఏడాది జరగ బోయే గ్రేటర్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే మల్కాజిగిరి నియోజకవర్గంలో విజయం సాధించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. మల్కాజిగిరిలోని అన్ని డివిజన్ లలో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ సాధించేందుకు మీరు అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, అలీ, వంశీ ముదిరాజ్,గుత్తి చందూ, సిలుముల కిరణ్, మదన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

## సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్ సి.వి. రామన్ అంతర్జాతీయ ఒలింపియాడ్ టాలెంట్ పరీక్ష



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ సి.వి. రామన్ ఒలింపియాడ్ టాలెంట్ పరీక్ష ఈ ఏడాది కూడా విజయవంతంగా జరిగింది. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. భారత్‌లోని సుమారు 730 పరీక్షా కేంద్రాల నుంచి దాదాపు 90 వేల మంది విద్యార్థులు ఈ ఒలింపియాడ్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల్లోని మేధస్సు, సృజనాత్మకతను వెలికి తీసి, పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో సుచిరిండియా ఫౌండేషన్ గత 30 ఏళ్ళుగా ప్రతి సంవత్సరం ఈ ఒలింపియాడ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు లయన్ డాక్టర్ వై. కిరణ్ తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థుల్లో పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, మెమెంటోలు, నగదు పురస్కారాలు మరియు సర్టిఫికేట్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ముందు వరుసలో నిలిచిన విద్యార్థులకు 'యంగ్ జీనియస్' అవార్డులను ఫిబ్రవరి 3న హైదరాబాద్ నాంపల్లిలోని రవీంద్రభారతిలో ఘనంగా ప్రదానం చేయనున్నట్లు డాక్టర్ వై. కిరణ్ తెలిపారు. సర్ సి.వి. రామన్ ఒలింపియాడ్ పరీక్షకు హాజరైన విద్యార్థులందరికీ, అలాగే విద్యార్థులను పరీక్షకు ప్రోత్సహించిన విద్యా సంస్థలకు సుచిరిండియా ఫౌండేషన్ చైర్మన్ లయన్ డాక్టర్ వై. కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ఇగానెఫ్రోపతి ఇక శిక్ష కాదు యువతకు కొత్త ఆశలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఒకప్పుడు అనిశ్చితి, పరిమిత చికిత్సలతో కూడిన మూత్రపిండాల వ్యాధిగా భావించిన ఇగానెఫ్రోపతి ఇప్పుడు సమర్థవంతంగా నియంత్రించగలిగే స్థాయికి చేరిందని అపోలో హాస్పిటల్స్, జూబ్లీహిల్స్‌కు చెందిన కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. సీరపాణి గోపాలుని తెలిపారు. వైద్య పరిశోధనల్లో వచ్చిన కీలక పురోగతి, ఆధునిక చికిత్సల వల్ల ఈ వ్యాధితో బాధపడుతున్న యువతకు కొత్త ఆశలు కలుగుతున్నాయని అన్నారు. ఉత్పాదక వయసులో ఉన్న యువకులను ఎక్కువగా ప్రభావితం చేసే ఈ వ్యాధి, భారతదేశంలో కిడ్నీ బయాప్సీ చేయించుకునే యువతలో ప్రధాన కారణాల్లో ఒకటిగా గుర్తించబడుతోంది. ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకపోవడం దీని ప్రధాన సవాల్. సాధారణ మూత్ర పరీక్షల్లో రక్తం లేదా ప్రోటీన్ కనిపించడమే తొలి సంకేతం .ఆలస్యంగా వైద్య పరీక్షలు చేయించుకుంటే అప్పటికే కిడ్నీలకు శాశ్వత నష్టం కలిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవలి పరిశోధనలు మూత్రంలో ప్రోటీన్ లీకేజీ (ప్రోటీన్యూరియా) కేవలం లక్షణం మాత్రమే కాకుండా కిడ్నీ నష్టాన్ని పెంచే ప్రధాన కారణమని వెల్లడించాయి."ముందు రోజుల్లో రోజుకు ఒక గ్రాము లోపు ప్రోటీన్ ఉంటే సరిపోతుందని భావించేవాళ్లం. ఇప్పుడు 0.4 గ్రాములకంటే ఎక్కువ ఉన్నా వ్యాధి ముందుకు సాగుతుందని తెలుసుకున్నాం. ఈ స్థాయికి కంటే తక్కువగా ఉంచగలిగితే దశాబ్దాల పాటు కిడ్నీ పనితీరును కాపాడుకోవచ్చు" అని డా. గోపాలుని తెలిపారు.ఈ వ్యాధి చికిత్సలో రక్తపోటును కట్టడి చేయడం, ఉప్పు తగ్గించడం, జీవనశైలి మార్పులు వంటి మద్దతు చికిత్సలు కీలకంగా ఉన్నాయి. ఇవి తొందరగా అమల్లోకి వస్తే వ్యాధి పురోగతిని సుమారు 50 శాతం వరకు తగ్గించవచ్చని వైద్యులు చెబుతున్నారు.ఇటీవలి కాలంలో భారతదేశంలో విస్తృతంగా అందుబాటులోకి వచ్చిన ఎస్‌జీఎల్‌టీ%-%2 ఇన్హిబిటర్లు డయాబెటిస్ లేని రోగులకూ ప్రయోజనకరంగా ఉండి, కిడ్నీ వ్యాధి పురోగతిని దాదాపు 30 శాతం వరకు తగ్గిస్తున్నాయి. గుండె ఆరోగ్యానికీ ఇవి మేలు చేస్తాయని తెలిపారు.అధిక ప్రమాదంలో ఉన్న రోగులకు టార్గెటెడ్ రిలీస్ బుడెసోనైడ్ మరో ముఖ్యమైన పురోగతిగా నిలుస్తోంది. అసాధారణ ఐజీఏ ఉత్పత్తి జరిగే పేగు స్థాయిలో పనిచేసే ఈ ఔషధం, సంప్రదాయ స్టెరాయిడ్లతో పోలిస్తే తక్కువ దుష్ప్రభావాలతో ప్రోటీన్యూరియాను 30%-%40 శాతం వరకు తగ్గిస్తుందని చెప్పారు. భవిష్యత్తులో ఇప్టాకోపాన్, సైబెప్రెన్లిమాబ్ వంటి కొత్త ఔషధాలు అధునాతన క్లినికల్ పరీక్షల్లో ఉండగా, ఇవి వ్యాధి మూలకారణాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రోటీన్యూరియాను 40%-%50 శాతం వరకు తగ్గించే అవకాశం ఉందని వైద్య నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.భారతదేశంలో ఇగానెఫ్రోపతి భవిష్యత్తు పూర్తిగా మారిపోయింది. తొందరగా గుర్తించడం, క్రమం తప్పకుండా మూత్ర పరీక్షలు చేయించుకోవడం, ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉండడం వల్ల ఇది ఇక నిరాశకరమైన వ్యాధి కాదు. చాలా మంది రోగులు పూర్తిస్థాయిలో సాధారణ జీవితం గడుపుతూ తమ కిడ్నీలను సంవత్సరాల పాటు రక్షించుకోవచ్చు" అని డా. సీరపాణి గోపాలుని తెలిపారు.

సూర్య
10
బుధవారం
17 డిసెంబర్ 2025

# ఈనెల 19న వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకువేలం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 16) : ఆమనగల్లు ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల, మాడుగుల మండలాల్లో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు ఈ నెల 19న వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్య నాథ్ చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి ఉన్నవారు ఉదయం 10–30 గంటలకు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనేవారు ధారావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన సూచించారు.



## బడంగ్పేట్‌కు ప్రత్యేక జోన్ ఏర్పాటు చేయాలి : “జీహెచ్ఎంసీ విలీనంపై బిఆర్ఎస్ అభ్యంతరం”




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్16):బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరస్వతికి ప్రత్యేక జోన్ ఏర్పాటు చేయాలని పలువురు నాయకులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేయడంపై బిఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విలీన ప్రక్రియలో భాగంగా బడంగ్పేట్ కార్పొరేషన్‌ను కేవలం మూడు డివిజన్లుగా విభజించడం, అలాగే చార్మినార్ జోన్‌లో కలపడం స్థానిక ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు.బడంగ్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, పార్టీ నాయకులు మాట్లాడుతూ.. బడంగ్పేట్ విస్తీర్ణం, జనాభా, భవిష్యత్ అభివృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకుని బడంగ్పేట్ కార్పొరేషన్ ప్రత్యేక జోన్ ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం నిర్ణయించిన మూడు డివిజన్లకు బదులు ఐదు డివిజన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జనాభా అధికంగా ఉన్న అల్మాస్‌గూడ గ్రామాన్ని ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో స్పష్టం చేశారు. ఇలా చేస్తేనే ప్రజలకు సమర్థవంతమైన పాలన అందుతుందని బిఆర్ఎస్ నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, సీనియర్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు, టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్ కుమార్ ఉన్నారు.బడంగ్పేట్ ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## తుర్కయంజాల్‌ను మూడు డివిజన్‌లుగా విభజించాలని ఎమ్మెల్యేకు జిహెచ్ఎంసి కమీషనర్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు








తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( డిసెంబర్ 16 ) : తుర్కయంజాల్ మున్సిపాలిటీని మూడు డివిజనులుగా విభజించాలని కోరుతూ మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్వి కర్ణన్ కు సంబంధిత లేఖను రాశారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీని రెండు డివిజన్లుగా విభజించాలనే ప్రతిపాదనకు వ్యతిరేకంగా, తుర్కయంజాల్ 22వ వార్డు మాజీ కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ తో కలిసి మున్సిపాలిటీని మూడు డివిజనులుగా విభజించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, జిహెచ్ఎంసి కమీషనర్, ఎల్బీ నగర్ జోనల్ కమీషనర్, తుర్కయంజల్ సర్కిల్ కమీషనర్‌లకు పిర్యాదు చేశారు.ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, జిహెచ్ఎంసి కమీషనర్ కు లేఖను పంపి, కమ్మగూడను ప్రత్యేక డివిజన్‌గా చేర్చాలని ప్రత్యేక వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బొక్కా రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, ఎల్మటి వెంకట్ రెడ్డి, రేవల్లి యాదగిరి, కాకుమాను సునీల్, బొక్క గౌతమ్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ సర్పంచులను సన్మానించిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి





శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 16) రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, గ్రామాలలో ప్రజలు ఇంకా బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని శంకర్పల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున మండలంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సర్పంచులను ఆయన పిఏసిఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి తో కలిసి సన్మానించారు. మహాలింగాపురంలో అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గా గెలుపొందిన మాచన్న గారి రాఘవేందర్ రెడ్డిని, కొండకల్ లో మండలంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎరుకల శేఖర్, శేరిగూడ లో సర్పంచ్ గా గెలుపొందిన నివేదిత ఇంద్రసేనారెడ్డి, ఎలవర్తిలో సర్పంచ్గా గెలుపొందిన మారేపల్లి భాగ్యలక్ష్మి పాపారావు లను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా, గ్రామాలలో ప్రజల్లో ఇంకా టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గుర్తుపెట్టుకున్నారని, వారి మనసుల్లో కేసీఆర్ ను మరవలేదని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎక్కువ మొత్తంలో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, మాజీ ఎంపీటీసీ బద్దం సురేందర్ రెడ్డి, నాయకులు శ్రీధర్, బాలకృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహాలింగాపురం మరియు కొండకల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొంగ్రిడిగాని బోడ్ తాండలో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

★పడిపూజకు హాజరైన కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): కడ్తాల్ మండలం కొంగ్రిడిగానిబోడ్‌తాండలో మంగళవారం సర్పంచ్ బానావత్ శారదబిక్కునాయక్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ శారదబీచ్యనాయక్, నాయకులు, మాలధారణ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం అయ్యప్పపడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు లక్ష్మీర్సింహ్మారెడ్డి, శారదబీచ్యనాయక్, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా అయ్యప్పమాలధారణ గురుస్వామి బిక్కునాయక్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపినాయక్, మాజీ సర్పంచ్ శారదబీచ్యనాయక్, నాయకులు లాయక్‌అలీ, మూడ అశోక్, కోట్యనాయక్, రాజునాయక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు

★ఎన్నికల బందోబస్తు వివరాలు వెల్లడించిన ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 16): మాడ్గుల మండలంలో గ్రామపంచాయతిలు ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసుశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఇబ్రహీంపట్నం ఏసిపి కె.పి.వి రాజు తెలిపారు. మండల వ్యాప్తంగా ఎన్నికలు జరుగనున్న 270 పోలీంగ్ కేంద్రాల వద్ద 265 పోలీసు బలగాలు, 13 రూట్ మొబైల్ వాహనాలతో పాటు సాయుధ బలగాలను కేటాయించినట్లు, ఓటర్లు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ మేరకు మాడ్గుల పోలీస్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం ఎన్నికల బందోబస్తుకు కేటాయించబడ్డ పోలీసు అధికారులు, ఉద్యోగులతో ఆయన సమావేశం నిర్వహించి పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛణీయ ఘటనలు చోటుచేసుకోకుండ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అదే విధంగా ప్రజలంతా గ్రామపంచాయతి ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కృషిచేసి పోలీసులకు సహకరించాలని ఏసిపి రాజు కోరారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల సి.ఐ వేణుగోపాల్, ఎస్.ఐలు నాగరాజుగౌడ్, రాఘవేందర్‌గౌడ్, ఎన్నికల బందోబస్తుకు కేటాయించబడ్డ పోలీసు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎన్జీఓస్‌కాలనీ శ్రీ గణేష్ దేవాలయంలో ప్రారంభమైన ధనుర్మాస వ్రత మహోత్సవాలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్జీఓస్‌కాలనీ శ్రీ గణేష్ దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 16వ తేదీ నుండి జనవరి 14వ తేదీ వరకు జరుగనున్న వ్రత మహోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ గోదా రంగ నాథస్వాములకు విశేష అర్చన, నివేదన, హారతి, మంత్రపుష్పము, తీర్ధ ప్రసాత సాయంత్రం శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పరాయణ ము, హనుమాన్ చాలీసా, గోవింనామములు, తిరుప్పావై ప్రవచనములు, ఈనెల 30వ తేదీ మంగళవారం ముక్కోటి ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనం, విశేష అర్చన కార్యక్రమాలు జరుగుతాయని గణేష్ దేవాలయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి పి.వి.కె సోమయాజులు తెలిపారు. 30 రోజుల పాటు రోజు రంగనాథ స్వాముల వారికి విశేష అర్చనలు, ప్రసాదములు ఉదయం/ సాయంత్రం చేయదలచిన వారు, శ్రీ గోదా రంగనాథ స్వాముల కళ్యాణము నందు పాల్గొనువారు ముందుగా తమ గోత్ర నామములను తెలియజేయాలని పూర్తి వివరాలకు పి.వి.కె సోమయాజులు 9390197132 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు కె. దర్మారావుగుప్త, కార్యవర్గ సభ్యులు తెలిపారు.